Postal Regd. No. VSP-142/07-09

✶ యేసుక్రీస్తు అందరికీ ప్రభువు

**CHRISTAVANAADU** Telugu Fortnightly
Circulated in Andhra Pradesh

HEAD OFFICE : 17-108, SANJAY GANDHI COLONY,
HANUMANTHAVAKA JUNCTION,
BEHIND DURGA TEMPLE, VISAKHAPATNAM - 40

RNI APTEL /2006/17980
e-mail : christavanaadu1@yahoo.co.in.

# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం సంపుటి : 1 సంచిక : 23 ఎడిటర్ : **వై. కనకరాజు** 2007 జులై 16-31 పేజీలు : 8 వెల : రూ. 5/-

✶రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము




*(గత సంచిక తరువాయి...)*

*ప్రపంచ చరిత్రను అవలోకిస్తే ఎన్నో శకాలు కనబడతాయి. ఎందరి పేరునో శకాలు కనబడి, మాయమైపోయాయి. నేడున్న క్రీస్తుశకం అంతము లేనిదై కొనసాగవలసిందే గానీ దాన్ని మార్చుట ఎవ్వరి తరం? ఆలోచించండి. యేసుక్రీస్తు చరిత్ర పురుషుడుకారని వాదించే వితండవాదులకు ఇదే సరైన సమాధానం ఇస్తుంది. చరిత్ర పురుషుడు కానప్పుడు ఆయనను శకపురుషుడిగా గౌరవించిన ప్రపంచం తప్పుచేసిందా? లోకం అంత వెర్రిదేం కాదు. ఎందర్నో పరిశీలించి ఉండొచ్చు. అందరినీ అధిగమించే మహోన్నత లక్షణాలు క్రీస్తులో కనబడుట వలననే చరిత్రను లెక్కించుటకు ఆయనను మధ్యవర్తిగా అనగా శక పురుషునిగా గౌరవించారు. లోకాన జన్మించిన వారందరి జనన, మరణ దినాలు లెక్కించుటకు క్రీస్తుశకం వాడబడుటచే ఆయనను అందరి కంటే మహోన్నతునిగా క్రైస్తవులు భావిస్తారు. ప్రభువైన యేసుక్రీస్తు జీవించుటలో ఎంతో పరిశుద్ధత కనబరిచారని బైబిలు సాక్ష్యమిస్తుంది. బైబిలు యేసుక్రీస్తుని గూర్చి సాక్ష్యమిచ్చినట్లు మరే గ్రంథమును మరెవ్వరిని గూర్చి సాక్ష్యమివ్వకపోవుట ఒకింత ఆశ్చర్యమే! యేసుని మాటల్లో పరిశుద్ధత, చేతల్లో పరిశుద్ధత, బోధల్లో పరిశుద్ధతను బైబిలు స్పష్టీకరిస్తుంది. లోకాన ఎన్ని*

**2లో...**

### మినిస్ట్రీలు చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?



కె.ఎ.పాల్ × కాంగ్రెస్



7లో...


### ముషారఫ్‌పై ప్రతిపక్షాల దాడి

6లో...

### సంఘపెద్దలు గెద్దలా...? పాస్టర్లు పాలెగాళ్లా...?

చాకిరేవు

5లో...



### దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

3లో...

# పదవీ స్వీకారం చేసిన తొలి మహిళా రాష్ట్రపతి



క్రైస్తవనాడు ప్రతినిధి, న్యూఢిల్లీ: భారతదేశ తొలిమహిళా రాష్ట్రపతిగా ప్రతిభా పాటిల్ జూలై 25న పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మన్మోహన్‌సింగ్, లోక్‌సభ స్పీకర్ సోమనాథ్ చటర్జీ రాజ్యసభ తాత్కాలిక చైర్మన్ రహ్మాన్ ఖాన్ ప్రభృతుల సమక్షంలో భారత ప్రధాన న్యాయమూర్తి కె.జి.బాలకృష్ణన్ ప్రతిభతో ప్రమాణ స్వీకారం చేయించారు.

కార్యక్రమానికి యుపిఎ అధ్యక్షురాలు సోనియాగాంధీ, మాజీ ప్రధానులు వాజ్‌పాయ్, ఐ.కె.గుజ్రాల్, వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ప్రతిభా ప్రమాణ స్వీకారం అనంతరం పదవీ విరమణ చేసిన రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆమెకు బాధ్యతలు అప్పగించారు. పదమూడవ రాష్ట్రపతిగా ప్రతిభా పాటిల్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హాల్

**2లో...**

# ప్రజలకు-పోలీసులకు మధ్య వారధిగా 'క్రైమ్ రిపోర్టర్లు'



### 'మీట్ ది ప్రెస్'లో నగర పోలీస్ కమిషనర్

క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం: పోలీసుల విధుల్లో ప్రజల భాగస్వామ్యం అనివార్యమని, ప్రజల సామాజిక బాధ్యతతో మెలగాలని, ప్రజలకు, పోలీసులకు మధ్య వారధిలా పనిచేస్తున్న క్రైమ్ రిపోర్టర్ల బాధ్యత చాలా విశిష్టమైనదని, రాష్ట్రంలోనే ప్రప్రథమంగా క్రైమ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ప్రారంభించడం ముదావహమని నగర పోలీస్ కమిషనర్ నండూరి సాంబశివరావు అన్నారు. స్థానికంగా ఒక హోటల్‌లో జరిగిన మీట్‌ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పోలీసు శాఖలో కొన్ని మార్పులు చేయాల్సి వుందని, ప్రణాళికాబద్ధమైన కృషితో సత్ఫలితాలు సాధించడానికి ప్రయత్నిస్తామని, ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛలకు భంగం కలగకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహించి, ప్రజలకు భద్రత కల్పిస్తామని ఆయన చెప్పారు. ఒకరిద్దరి పోలీసుల మూలంగా వ్యవస్థకే చెడ్డపేరు వస్తోందని, అశాంతికి తావివ్వకుండా సమర్థవం తంగా పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో విజెఎఫ్ అధ్యక్షులు ఎస్.ఎస్.శివశంకర్, కార్యదర్శి ఎం.యుగంధర్‌రెడ్డి, పాత్రికేయులు పాల్గొన్నారు.

✶ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం

*(మొదటి పేజీ తరువాయి...)*

కోణాల నుండి చూచినా యేసుక్రీస్తు జీవితం ప్రత్యేకంగా కనబడుతుంది.

యేసుక్రీస్తు మార్గాన్ని అనుసరించిన క్రైస్తవులెందరో తమ జీవితాలలో మార్పును లోకానికి స్పష్టంగా కనబరుస్తూ సాక్షులుగా జీవిస్తున్నారు.

అంతెందుకు మనదేశంలో గొప్పనాయకునిగా పేరొందిన గాంధీజీ చెప్పిన మాటగా బహుళ ప్రాచుర్యంలో వున్న "నీ కుడి చెంప మీద కొడితే ఎడమ చెంప చూపించు" అనుమాట తాను జీవించిన దినాల్లో అనగా నేటికి సుమారు 1976 సంవత్సరాల పూర్వమే ప్రభువైన యేసుక్రీస్తు




పలికినట్లు బైబిలు సాక్ష్యమిస్తుంది. సత్యాగ్రహమును గాంధీజీ లోకానికి తెలియజేసినట్లు మనం భావిస్తున్నాం. అంతవరకు స్వరాజ్యం సాధించాలంటే యుద్ధం చేయుట వలననే సాధ్యమయ్యేది.

గాంధీజీ ఎటువంటి యుద్ధం చేయకుండానే సత్యాగ్రహము వలనను ఇతరనేక అహింసా పద్ధతులతోనూ స్వాతంత్ర్యము సాధించినట్లు మనకు తెలుసు. బ్రిటిష్ పాలకుల ముందు గాంధీజీ చూపిన సత్యాగ్రహ విధానం ప్రభువైన యేసుక్రీస్తు శిలువకు అప్పగింపబడక మునుపు చూపినట్లు మనం బైబిలును బట్టి తెలుసుకోవచ్చు. బైబిలునందున్న లేఖనాన్ని చూద్దాం......

*(వచ్చే సంచికలో...)*

# నాగార్జునసాగర్ ఆధునీకరణకు 3,600 కోట్లు

## మంత్రి పొన్నాల లక్ష్మయ్య

క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్: నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువల ఆధునీకరణకు 3,600 కోట్ల రూపాయలతో ఒక ప్రణాళిక రూపొం దించామని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య పేర్కొన్నారు. శాసనపరిషత్‌లో ఇటీవల కాంగ్రెస్ సభ్యుడు మహమ్మద్‌జానీ తదితరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, ఈ మొత్తంలో 2,200 కోట్ల రూపాయల ను సమకూర్చేందుకు ప్రపంచ బ్యాంకు అంగీకరించిందని, వచ్చే జూన్‌లోగా ఈ మేరకు నిధులు విడుదల అవుతాయని చెప్పారు. అయితే ఆధునీకరణ పనులను చేపట్టేందుకు ప్రభుత్వం ఈ సంవత్సరం ఎంత మొత్తంలో నిధులు వ్యయం చేసినా, ఆ మేరకు రీఅంబర్స్ చేసేందుకు ప్రపంచ బ్యాంకు ఆమోదించిందని, దాంతో పనులు ప్రారంభించామని వివరించారు. నాలుగేళ్ల వ్యవధిలో ఆధునీకరణ పూర్తవుతుందని మంత్రి ప్రకటించారు. మొదటి రెండేళ్లలో మట్టికట్టడలను ఆధునీకరిస్తానని, ఆ తర్వాత రెండేళ్లలో స్ట్రక్చర్లను నిర్మిస్తామని చెప్పారు. ఈ పనులు పూర్తయితే నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువల ద్వారా 132 టిఎంసిల చొప్పున నీటిని వాడుకునేందుకు వీలవుతుందని వివరించారు. తెలంగాణాలోని నీటిపారుదల ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రభుత్వానికి ప్రత్యేక జల విధానం ఏదీలేదని టిఆర్ఎస్ నాయకుడు దిలీప్‌కుమార్ ఆరోపిం చారు. దిలీప్‌కుమార్ ఆరోపణలపై మంత్రి పొన్నాల లక్ష్మయ్య తీవ్రంగా స్పందించారు.

తెలంగాణా జిల్లాల్లో 57 ప్రాజెక్టులకు సంబం ధించిన పనులు కొనసాగు తున్నాయని, వీటి వివరాలు కావాలంటే సభ్యులకు పంపిస్తానని పొన్నాల ప్రకటించారు. నల్లగొండ జిల్లాకు 195 టిఎంసిల నీటిని కృష్ణాద్వారా ఇస్తున్నామన్నారు.

# తొలి మహిళా రాష్ట్రపతి

(మొదటి పేజీ తరువాయి...)

వెలుపల 21 తుపాకులతో సైనిక వందనం చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రతిభా మాట్లాడుతూ తాను దేశ ప్రధమ సేవకురాలునని అత్యున్నత పీఠానికి తాను ఎన్నుకున్న ప్రజలు ఊహలకు తగిన విధంగా తాను పని చేస్తానని ఆమె అన్నారు. తన తొలి ప్రసంగంలో సమగ్ర ఆర్థిక అభివృద్ధి కోసం ప్రయత్నించాలని ఆమె చెప్పారు. మహిళా సాధికారత కోసం ఆమె పిలుపు నిచ్చారు. ఆర్థిక ప్రగతి కోసం ఉమ్మడిగా ప్రయత్నించాలని అది సమాజంలో అన్ని వర్గాలకు చెందేలా చూడాలని అన్నారు. సాంఘిక దురాచారాలు, శిశు మరణాలు, భ్రూణ హత్యలు, పోషకాహార లోపాలు రూపుమాపాలని ఆమె కోరారు. బాలల హక్కుల పరిరక్షణకు తాను పాటు పడతానని ఆమె హామీ యిచ్చారు. అజ్ఞానం, దారిద్ర్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు.

# కొత్తజేసీ బాధ్యతల స్వీకరణ

విశాఖపట్నం, క్రైస్తవనాడు ప్రతినిధి: విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమితులైన శ్రీకాకుళం జేసీ ఎం. వీరబ్రహ్మయ్య ఈనెల 25 బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు బాధ్యతలు స్వీకరించారు. శుభఘడియలు కావడంతో ఆయన బుధవారం అక్కడ బాధ్యతల నుంచి రిలీవై మధ్యాహ్నానికి విశాఖకు వచ్చారు.

ఇంతవరకు ఇక్కడ పనిచేసిన సందీప్‌కుమార్ సుల్తానియాకు హైదరాబాద్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో వీరబ్రహ్మయ్యను ప్రభుత్వం నియమించింది.

వశిష్ట యూనివర్సల్ మ్యారేజెస్

క్రైస్తవ వివాహ వేదిక

అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్స్ సంప్రదించండి





43-11-15, బాబూ టవర్స్, సుబ్బలక్ష్మి కళ్యాణమండపం దగ్గర, రైల్వేన్యూకాలనీ, విశాఖపట్నం - 16
ఫోన్ : 9392608090, 9247827225
0891-6523090

హెడ్ ఆఫీస్ హైదరాబాద్
1-9-286/2, బస్టాప్ దగ్గర, రామనగర్ గుండు, హైదరాబాద్-500044
ఫోన్: 040-27074090, 9393608090, 9247802007

బ్రాంచ్ ఆఫీస్ వరంగల్
2-5-305/ఐజబి లేన్, నక్కలగుట్ట, హనుమకొండ, వరంగల్-506001,
ఫోన్: 0870-3209080 9394608090, 93463 57360

**గమనిక**

✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

కమిషన్‌పై మార్కెటింగ్ చేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి.

సెల్ : 9346960601

## క్రైస్తవనాడు ప్రథమ వార్షికోత్సవ ప్రత్యేకసంచికలోప్రకటనల ధరలు

| బ్లాక్ & వైట్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావు పేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 7,000/- | 4,000/- |
| మధ్య పేజీల్లో | 8,000/- | 4,500/- | 2,500/- |
| చివరి పేజీ | 12,000/- | 6,500/- | 3,500/- |

| కలర్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావు పేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 18,000/- | 10,000/- |
| మధ్య పేజీల్లో | 18,000/- | 10,500/- | 6,000/- |
| చివరి పేజీ | 24,000/- | 13,500/- | 9,000/- |

వివరాలకు
సెల్ నెం.9346960601, 9393121588, 9866113513

మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి. 6 నెలలు లేక సంవత్సర కాంట్రాక్టుకు "ప్రత్యేక రిబేటుకై" ఎడిటర్‌ను సంప్రదించండి.

**క్రైస్తవనాడు పాతపేపర్లు మిస్సయిన వారికి అపూర్వ అవకాశం !**

మొదటిసంచిక 2006 ఆగస్టు 20 నుండి 2007 జూన్ వరకు మొత్తం 20 క్రైస్తవనాడు పేపర్లు A-4 సైజ్ జెరాక్స్ కాపీలు అందమైన 'స్పైరల్ బైండింగు'తో లభించును. కావలసినవారు సంప్రదించండి. పోస్టేజీతో కలిపి రూ.400/- మాత్రమే. ఎం.ఓ. చేసి పొందండి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :1 సంచిక : 23 జులై 16-31, 2007

☆ ☆ ☆

# అన్యులెవరు?

*క్రైస్తవులమైన మనలోనే అన్యులు అనుమాట ఎక్కువగా వినబడుతుంది. ఎందుకనగా మనల్ని దేవుని పిల్లలముగా బైబిలు చెప్తుంది. క్రీస్తును అంగీకరించుట వల్ల మనం దేవుని పిల్లలముగా మార్చబడ్డామని లేఖనాల ద్వారా గ్రహించుకుంటున్నాం. అందువల్ల క్రీస్తునెరుగని వారిని అన్యులుగా భావిస్తుంటాం, పిలుస్తుంటాం. ఇక్కడే మనలో అనేకులు ఒక విషయం గమనించాలి. దేవుని పిల్లలముగా మార్చబడ్డామని అనుకొను మనం ఎంతవరకు దైవచిత్తాన్ని నెరవేరుస్తున్నాం? ఆలోచించండి! దైవచిత్తమంతా బైబిల్లో మనకు ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. అదే ఇతరులకు ప్రకటిస్తున్నాం. అనుదినం, ప్రతి ఆదివారం,సువార్త కూటముల్లో, గృహకూటముల్లో మొదలగునవెన్నో దినాల్లో దేవుని చిత్తాన్నిబైబిలునందు చదువుతుంటాం, వింటుంటాం, అయిననూ మనలో ఎందరు దైవచిత్తానుసారంగా ఉంటున్నాం. కనీసం ఉండుటకైనా ప్రయత్నిస్తున్నామా అని మనకై మనమే ప్రశ్నవేసుకుందాం! దేవుని చిత్తాన్ని ఎరుగనివారముగా ఉంటే దేవుని దృష్టిలో మనమే అన్యులం" మనం అన్యులు అనుకుంటున్న వారెందరో మనలా ప్రతి దినం లేక ఇతర ప్రత్యేక దినాల్లో తమకున్న పుస్తకాల్ని చదువుతున్నారో లేదోచెప్పలేం బైబిలును మనం విశిష్టంగా భావించినట్లు వారొక పుస్తకాన్ని భావించినా మనలా దానిపై చర్చించుట, తెలుసుకొనుట, ప్రకటించుట మొదలగుక్రియలు చేయకపోవుట చూస్తున్నాం. మనమెంతగానో ప్రయాసపడుతూ సువార్త చేయుటకు ఆధారం బైబిలునందున్న లేఖనాలే. ఇతరులకు మనం క్రీస్తును ప్రకటించునపుడు వారు మనలో క్రీస్తు స్వారూప్యాన్ని చూడగలగాలి. అపుడే మనం ప్రకటించు సువార్తకొక అర్థం. పరమార్థం ఉంటుంది. మనలోనే అనేక దోషాలు ఎదుటివారికి కనబడితే మనల్ని క్రీస్తు మార్చిందేమిటో? మనల్నే మార్చలేని క్రీస్తు వారినెలా మారుస్తారు? ఇలా ఎవరైనా ప్రశ్నిస్తే జవాబు మన దగ్గరుంటుందా అని ఆలోచించుకుని భయభక్తులతో జీవించువారే క్రైస్తవులు. ప్రతిదినం తమ బ్రతుకులలో మార్పును లోకానికి చూపు వారే క్రీస్తును బలంగా ప్రకటించగలరు. క్రీస్తులో ఎంతకాలమైనా ఒకేలా మన బ్రతుకులు ఉంటే, మార్పు కనబడకపోతే మనమే దేవుని దృష్టిలో అన్యులమైపోతామని గుర్తుంచుకుంటూ దినదినం మన బతుకు కాలంలో అందరకును మార్పు తేటగా కనబడునట్లు చూపుదాం!జీవిద్దాం. దేవుని కృప మనకు తోడైయుండును గాక!*

**"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును....... మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)**

**క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.**

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
ఎడిటర్: **వై.కె. రాజు**, సెల్: **9346960601**

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.**

**11**


## భూమిని గూర్చి శాస్త్రవేత్తలు..... | భూమిని గూర్చి దేవుని గ్రంథంలో.....

## శాస్త్రవేత్తల మాట

## బైబిల్ × సైన్స్

**(గత సంచిక తరువాయి....)**

భూమిమీద నదులు, సరస్సులు, సముద్రాలు, అరణ్యములెలా పుట్టాయో మనకు తెలుసు గాని భూమిమీద జీవం నిలిచి ఉండటానికి గల ఏకైక కారణం ఆక్సిజన్ (ప్రాణవాయువు). భూమిమీద ఒకప్పుడు ఆక్సిజన్ లేదు. ప్రాణవాయువు లేని భూమిమీద ప్రాణవాయువు ఎలా పుట్టిందో తెలియక ఎన్నో పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తలు ఓ కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చారు. దానిప్రకారం...ఒకప్పుడు మంచుముద్దగా ఉన్నభూమి..కరిగి నీరయ్యే దశలో వాతావరణంలోకి, సముద్రాల్లోకి ఆక్సిజన్‌ను విడుదల చేయటంతో జీవజాతులన్నీ ఆక్సిజన్ ఆధారంగా మనగలగడం సాధ్యమైంది. భూమిపై ఆక్సిజన్ లేని సమయంలో ప్రాణులు సూర్యరశ్మిసాయంతో బతికేవని శాస్త్రవేత్తలు ధృవీకరించారు. ఇవి కూడా ఒకరకమైన కిరణజన్యసంయోగక్రియే. వాతావరణంలోని సల్ఫర్, ఇనుములను ఉపయోగించుకుని ప్రాణులు శక్తిని ఉత్పత్తి చేసుకునేవి. అయితే 230 కోట్ల ఏళ్ళక్రితం భూమి మొత్తం మంచు ముద్దగా మారిపోయింది. ఎంతగానంటే భూ ఉపరితలంపై కొన్ని మైళ్ల మందంలో మంచు పేరుకుపోయేంత. ఈ దశలో ఓ కీలకమైన మార్పు చోటుచేసుకుంది. అతినీలలోహిత కిరణాల కారణంగా...మంచు పైపొరల్లో హైడ్రోజన్ పెరాక్సైడ్ ఉత్పత్తి అయింది.



సాధారణంగానైతే సూర్యరశ్మి సోకినపుడు హైడ్రోజన్ పెరాక్సైడ్ నాశనమవుతుంది. అయితే అప్పట్లో భారీస్థాయి మంచు పొరలు ఉండటం వల్ల లోపలి పొరల్లో కొద్దిపాటి హైడ్రోజన్ పెరాక్సైడ్ అలాగే ఉండిపోయింది.

మంచుయుగం ముగిసినప్పుడు హైడ్రోజన్ పెరాక్సైడ్ బతికేస్తున్న ప్రాణులకు హాని జరగలేదు. కాకపోతే ఈ రకమైన పరిస్థితికి అలవాటు పడేలా ఈ ప్రాణులు కొన్ని ఎంజైమ్‌లను తయారు చేసుకోవడం వీలైంది. పరిణామక్రమంలో జీవులు ఈ ఎంజైమ్‌ల ఆధారంగా ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేయడం మొదలుపెట్టాయి.

అలా...భూమికి పచ్చదనం అబ్బింది. క్రమేపి పచ్చదనం అభివృద్ధి చెంది పక్షులు, జంతువులు, జీవులన్నింటికి మనుగడ సాధ్యం అయింది.



మనం చూస్తున్నదంతా భూమిలో పైపొరమాత్రమేనని మర్చిపోవద్దు. ఈ పొరమీదే నదులు సముద్రాలు మొదలగునవన్ని పరచబడ్డాయని గ్రహించాలి. భూమిమీద అగ్ని పర్వతాలు ఎన్నో ఉన్నాయి గాని అవి సముద్రాల క్రింద కూడా ఉన్నాయని శాస్త్రవేత్తలు స్పష్టపరిచారు.

**వారి వివరణ ఏమిటంటే :** భూమిమీద కంటే సముద్రం అడుగునే బోలెడన్ని అగ్ని పర్వతాలు ఉన్నాయని తేల్చారు. అవి ఒకటి రెండుకాదు పది లక్షలకు పైగానే! సముద్రాలకి సుమారు 8,500 అడుగుల లోతులో లక్షలకొద్దీ అగ్ని పర్వతాలు దాగి ఉన్నాయి.

**(వచ్చే సంచికలో....)**

**-సేకరణ,వివరణ: వై.ఎల్. రవిరాజు.**

# 'క్రైస్తవనాడు' పాఠకులకు కృతజ్ఞతాపూర్వక వందనాలు

ప్రియులారా! **క్రైస్తవనాడు** పక్షపత్రిక స్థాపించి మొదటి సంవత్సరం ముగింపులోకి వచ్చేశాం! ఇంతవరకూ మీరు చూపిన ఆదరాభిమానాలను మేము మరువలేము. మీరు **క్రైస్తవనాడు** కొరకు వెచ్చించిన ప్రతి రూపాయి పత్రికాభివృద్ధి కొరకును, దేవుని సువార్త కొరకును వాడబడుతున్నది. ప్రభుసేవా కార్యక్రమాలు మేము ఈ సంవత్సర కాలంలో ఎన్నో జరిగించామంటే దానికి కారణం మీ ప్రోత్సాహమేనని మరొక మారు తెలియజేస్తున్నాం. మీరిచ్చే ప్రతి చందా పత్రిక అవసరాలకు పోను మిగిలింది సువార్తా కార్యక్రమాలకు ఉపయోగిస్తూ ప్రభుసేవలో మిమ్ములను పాలిభాగస్తులను చేయు భాగ్యం ప్రభువు **క్రైస్తవనాడు** ద్వారా మాకిచ్చినందుకు దేవునికి స్తోత్రములు. మీ మీ సంస్థల, వ్యక్తిగత శుభాకాంక్షలు తెలియజేసి **క్రైస్తవనాడు**ను మరింత బలపర్చాలని ఆశిస్తున్నాం. మొదటి వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆగస్టు ద్వితీయార్థ సంచికగా వస్తుంది. ఆ పత్రిక ప్రభువును మరింత ఘనపర్చువిధంగా ఉండాలని భావిస్తున్నాము. అందునిమిత్తము పాఠకులైన సహోదరులందరూ ప్రార్థించాలని ఆశిస్తున్నాం! ప్రార్థిస్తారు కదూ...!

**- మీ ఎడిటర్**

## ఎడిటర్ ఫోన్ నెంబర్ మారినది...

**గమనించగలరు సెల్:9346960601**

# యుక్తి-యుక్తము

**క్రైస్తవనాడు పాఠకులందరికీ ప్రభువైన యేసుక్రీస్తు నామములో శుభములు మరియు వందనములు.**

పరిశుద్ధ గ్రంథములో మనము తెలుసుకొనవలసిన ప్రాముఖ్యమైన మాటలు ఎన్నో ఉన్నవి. అయితే ఈ సంచికలో యుక్తి - యుక్తము అనే మాటలపై ధ్యానిద్దాం.

దేవుడైన యెహోవా చేసిన భూజంతువులలో సర్పము యుక్తిగలదై యుండెను. ఆది 3:1.

జ్ఞానులను వారి కుయుక్తిలో ఆయన పట్టుకొనును. 1కొరింథీ 3:20.

ఎస్తేరు - రాజునకు యుక్తముగా తోచినయెడల నేను రాజు కొరకు సిద్ధము చేయించిన విందునకు రాజువైన తామును హామానును నేడు రావలెనని కోరుచున్నానని ప్రత్యుత్తరమిచ్చెను. ఎస్తేరు 5:4.

**సాతాను యుక్తి :** మానవులు దేవుని స్వరూపము, అపవాది (లేక) సాతాను జంతు (సర్ప) స్వరూపము. ఇక్కడ దేవుని స్వరూపములో పోలికలోనున్న మానవజాతిని సర్ప స్వరూపములో సాతాను శోధించి, అనుమానము పుట్టించి, తనవైపు ఆకర్షించి దేవునికి వ్యతిరేకంగా పాపము చేయించి, మానవజాతి పతనమవునట్లు ఒక గొప్ప ప్రణాళిక సిద్ధం చేసుకోగా దాని రూపకల్పన గావించుటకు సాతానుకు ఉపయోగపడినదే యుక్తి - కుయుక్తి. తనలోనున్న యుక్తిచేత ఏరీతిగా మానవజీవితాన్ని దెబ్బతీసిందో చూడండి. ఆది 3:1లో - అది ఆ స్త్రీతో- ఇది నిజమా? ఈతోట చెట్లలో దేని ఫలములనైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా? 4-5 వచనంలో - అందుకు సర్పము మీరు చావనే చావరు, వాటిని తిను దినమున మీ కన్నులు తెరువబడును, మీరు దేవతలవలె ఉందురు అనియు చెప్పెను. అయితే దీనికి ముందుగానే అనగా 2 :17వచనంలో దేవుడు చెప్పాడు. నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను. సాతాను తన యుక్తితో మానవజాతిని (ఆదాము-హవ్వల ద్వారా) అంతటిని పాపములో పడవేసెను. ఆజ్ఞను అతిక్రమించి పాపము చేసి దేవుని నుండి దూరమవునట్లు మానవజాతిని పతనం చేయునట్లు అపవాది మొదటినుండి ఈ యుక్తినే ఆయుధముగా పెట్టుబడిగా ఉపయోగిస్తున్నాడు. ఇక్కడ సత్యము మనం గ్రహించాలి. సాతాను సర్పము రూపములో వచ్చి మొదట ఆదామును గాకుండా హవ్వను శోధించెను. ఎందుకంటే దేవుడు ఆజ్ఞాపించింది. ఆదాము అనగా పురుషునికి అయితే స్త్రీ బలహీనమైన ఘట్టము కాబట్టి సులువుగా లోబడుతుంది. భార్య లోబడితే చాలు తద్వారా భర్తను కూడా తన యుక్తిలో పావుగా చేసుకోవచ్చునే తన ప్రణాళిక నెరవేర్చుకుంది. నిజముగా భూజంతువులలో సర్పము మోసకరమైనది. యుక్తిగలది. దీనివలన నష్టము, శాపము, మరణము కలుగును.

**యోబు - యోబు స్నేహితులు :** 42:7 వచనంలో దేవుడు ఎలీఫజుతో ఈలాగు సెలవిచ్చెను. నా సేవకుడైన యోబు పలికినట్లు మీరు నన్ను గూర్చి యుక్తమైనది పలుకలేదు. గనుక నా కోపము నీ మీదను నీ ఇద్దరు స్నేహితులమీదను మండుచున్నది. దేవుడు వారిమీద కోపపడి వారిని హెచ్చరించుటకు కారణము యోబు స్నేహితులు యుక్తిగా మాట్లాడారు. యోబు 22:25,32 నుండి అధ్యాయాలులో కొన్ని మాటలు గమనించవచ్చు.

**యోబు పలికిన కొన్ని యుక్తమైన మాటలు :**

2:10లో భార్యతో మూర్ఖు రాలు మాట్లాడునట్లు నీవు మాట్లాడు చున్నావు మనము దేవునివలన మేలు అనుభవించుదుమా, కీడు అనుభవింప తగదా అనెను. 19:25లో 26,27 వచనాల్లో అయితే నా విమోచకుడు సజీవుడనియు, తరువాత ఆయన భూమిమీద నిలుచుననియు నేనెరుగుదును. నా చర్మము చీకిపోయిన తర్వాత శరీరముతో నేను దేవుని చూచెదను. మరి ఎవరునుకాదు నేనే నా కన్నులారా ఆయనను చూచెదను. 42 :2,3,6లో నీవు సమస్త క్రియలను చేయగలవనియు నీవు ఉద్దేశించినది ఏదియు నిష్ఫలము కానేరదనియు నేనిప్పుడు తెలిసికొంటిని.

(వచ్చే సంచికలో...)

- పాస్టర్ మాదం భాస్కర్, కడప

## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**మంగళవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జాషువా డాన్యియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాన్ లాజసర్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6.00 నుంచి 6.30 గంటల వరకు
మా-టి.విలో పి.జె. స్టేఫిన్‌పాల్ ఉదయం 6.30 నుంచి 7.00 గంటల వరకు
తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

**శనివారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు
తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు
తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
విస్సా చానల్‌లో 7.00 నుండి 7.30 వరకు పి.జె.స్టీఫెన్ పాల్ 'దైవసన్నిధి'
ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు

'క్రైస్తవనాడు'లో
శుభాకాంక్షలు తెలుపు ప్రకటనలకు
రూ.300/-మాత్రమే!
(ఈ ప్రకటన సైజు)
మీ ప్రకటన ఆంధ్రాలో అనేక ప్రాంతాలవారికి తెలుస్తుందని గుర్తించండి!

మీటింగులు,
చర్చి ఫంక్షన్లు
తదితర అవసరాలకు క్లాత్/ డిజిటల్
బ్యానర్లకై సంప్రదించండి
జెసి అమృత ఆర్ట్స్
సెల్ : 9393121588



# చాకిరేవు



- ఎడిటర్

# సంఘపెద్దలు గెద్దలా...? పాస్టర్లు పాలెగాళ్లా...? ②

## ప్రసిద్ధ సంఘాలనే వాటిలో జరుగుతున్నదిదేనా?

కొందరు పెద్దలైతే వారిలో వారికి పడక సంఘపు విలువలను దిగజారుస్తూ రచ్చకెక్కుతుంటారని తెలుస్తుంది. గెద్దల్లాంటి పెద్దలు నేడు మనకెందరో సంఘాలలో కనబడుతుంటారు! సంఘానికి వచ్చే రాబడి చూచుటకు ఇచ్చినంత ప్రాముఖ్యత బైబిలు ఎరుగుటకు ఘనపరచుటకు ఇచ్చుటలేదని వీరున్న సంఘాన్ని దర్శించిన వారికి సులువుగా తెలుస్తుంది. కొన్ని సంఘాలలోనైతే ఒకప్రక్క వాక్యం పాస్టరుచే బోధించబడుతుండగా మరోప్రక్క సంఘపెద్దలు లెక్కలు చూసుకుంటారని చెప్తుంటారు. దాని విషయమై వారి ఆఫీసు గదిలో

### హెబ్రోనుసంఘం

(అదికూడా చర్చిలోనే) వారంతా మీటింగులు పెట్టుకుంటారట! బైబిలునందు దేవుని ఉద్దేశ్యం సంఘ విషయమై ఏమైఉంటుందని ఆలోచించు వారెందరు? అటువంటి ఆలోచనలు కలిగి దేవుని మనసెరిగి బ్రతుకు వారు బహుస్వల్పంగానే కనబడుతుంటారు. అటువంటి వారు పెద్దలుగా నున్న ఏసంఘమైనా వర్ధిల్లి ప్రభువుకు మహిమకరంగా ఉంటుంది. ప్రియమైన విశ్వాసులూ మీరెలాంటి సంఘంలో ఉన్నారు? మీ పెద్దల ఆలోచనలెలా

### అడ్వన్టిస్టు సంఘం

ఉంటున్నాయి? మీరెప్పుడయినా ఆలోచించారా? కనీసం ఇది చదివిన తరువాతైనా ఆలోచించండి. పెద్దలు బైబిలుకు అనుకూలంగా లేకపోతే ఖండించండి. బుద్ధిచెప్పండి. సంఘాభివృద్ధిలో మీరూ పాలివారేనని గుర్తుచేయండి. సంఘము ఏ ఒక్కరి సొత్తుకాదు. అలా ఎవరైనా ఇది మా సొత్తు అంటే అది క్రీస్తుకు సంబంధించినది కాదని గుర్తెరగండి. అటువంటి సంఘాలలో ఉండి వారి కనుకూలమయిన బోధలు వినుటకంటే ఇంటనుండి బైబిలుచదివి

### పాలు సంఘం

గ్రహించుకొంటూ ప్రార్ధన చేయుట మేలు సుమా!

సంఘకాపరులు కూడా పెద్దలను పొగడుతూ బోధచేయుట ఎంతమాత్రము హర్షణీయం కాదు. కాపరి సత్యవాక్యమును సరిగా విభజించి బోధించువానిగా ఉండాలి. సంఘపెద్దలు కూడా కాపరిని పాలెగానిలా చూడక దేవునికి ప్రతిరూపంగా గౌరవించాలి. కాపరి దేవుని గూర్చి బోధించునంతసేపు అవి దేవుని వాక్కులుగా భావించాలి. అంతేగాని కాపరి మనపై గిట్టక

### పేతురు సంఘం

చెప్తున్నాడని సంఘపెద్దలు, విశ్వాసులు భావించరాదు. పెద్దలైనా విశ్వాసులైనా తమ బ్రతుకు కాలంలో బైబిలును సంపూర్ణంగా ఎరుగుటకు ప్రయత్నించాలి. ఇతరులకు ప్రకటిస్తూ ప్రభువు మనయందు చేసిన కార్యాలను లోకానికి స్పష్టపరచాలి.

**(సంఘాలు, వాటి సిద్ధాంతాలపై మీకున్న అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నాం)**

(వచ్చే సంచికలో....)

**ప్రియులారా! క్రైస్తవనాడు ప్రతినిధులు మీ సంఘాలకొస్తే తగు వివరాలిచ్చి సహకరించాలని కోరుతున్నాం! మీరిచ్చిన వివరాలవల్ల సేవలో అనేకులు మిమ్మును బట్టి పురికొల్పబడాలని ఆశిస్తున్నాం. దేవుని కార్యాలు లేని ఏ సంఘమైనా అదెంత పెద్దదైనా అందున్న పెద్దలు "లోకంలో" ఎంతటి ఘనులైనా క్రైస్తవనాడు "లేఖనాల ప్రకారం" ఎండగడుతుంది! ఎందుకంటే "క్రైస్తవులమైన మనకు" బైబిలే ప్రామాణికం కాబట్టి.**

# తెలుసుకుందాం!

- ప్రపంచవ్యాప్తంగా మూడువందల రకాల రామచిలకలున్నాయి
- ఆధునిక 3 బెడ్‌రూమ్ ఫ్లాట్‌లో సగటున 38 ప్లగ్ సాకెట్స్ అవసరం అవుతున్నాయట.
- స్పెయిన్ జాతీయగీతంలో పదాలుండవు. అది కేవలం మార్చింగ్ మ్యూజిక్.
- రాక్షసబల్లుల్లో (డైనోసార్స్) కొన్ని కోడి అంత చిన్నగా కూడా వుండేవట.
- ప్రపంచంలో ఎక్కువమంది పెట్టుకునే మహమ్మద్ పేరుకు ఆంగ్లంలో పద్నాలుగు రకాల స్పెల్లింగు రాస్తున్నారు.
- పెద్దవాళ్ళల్లో కన్నా పిల్లల్లో ఎముకల సంఖ్య ఎక్కువ. పెరిగేకొద్దీ ఎముకలు కలిసిపోతాయి.
- అన్ని పదార్థాలకంటే ఎక్కువమందికి ఎలర్జీ కలిగించేవి ఆవుపాలు.
- ప్రపంచవ్యాప్తంగా రోజుకు పదకొండు వేలమంది ఎయిడ్స్ బారిన పడుతున్నారు.
- ఓ గుహను ఖాళీచేసి, బయటకు వెళ్లేటప్పుడు గబ్బిలం ఎప్పుడూ ఎడమవైపు మళ్లుతుంది.
- ఇథియోపియాలో ఇప్పుడు నడుస్తున్న సంవత్సరం 1999. సెప్టెంబరులో ఆ దేశస్తులు సహస్రాబ్ది ఉత్సవాలు జరుపుకోనున్నారు.
- భారతదేశంలో అక్రమ కనెక్షన్ల ద్వారా వినియోగమవుతున్న విద్యుత్తు విలువ ఏడాదికి దాదాపు 30,000 కోట్ల రూపాయలు.
- ఫిలిప్పీన్స్‌లోని ఓ మ్యూజియంలో ఉన్న పెరల్ ఆఫ్ అల్లా సహజముత్యాలలో ప్రపంచంలోనే పెద్దది. దీని బరువు 6.4 కిలోలు.
- పుట్టినప్పుడు పిల్లి పిల్లలకు కనిపించదు, వినిపించదు. తల్లి గొంతు నుంచి వచ్చే ప్రకంపనలే వాటికి భౌతిక సంకేతాలుగా పనిచేసి, స్పందిస్తాయి.
- అమెరికా తొలి అధ్యక్షుడు జార్జి వాషింగ్టన్‌కు ప్రాణం ఉండగానే పాతి పెడతారేమోనన్న భయం ఉండేదట. తాను చనిపోయిన మూడురోజులదాకా శవాన్ని నేలమీదే ఉంచాలని కోరారు. మరణించిన విషయాన్ని నిర్థారించుకోవడం కోసం.
- ఏనుగుకు పిల్లల పెంపకం తెలియదు. వాటి గుంపు సమిష్టిగా గున్నలను సాకుతుంది. సృష్టిలోని మిగిలిన ప్రాణులన్నీ స్వతహాగా ఆ జ్ఞానాన్ని కలిగుంటే, ఇవి నేర్చుకుంటాయి. అందుకే ఒంటరి ఏనుగుకు ఈ పరిజ్ఞానం అబ్బడం కష్టం.
- ధృవపు ఎలుగుబంటి చలికంటే వేడివల్ల ఎక్కువ ఇబ్బంది పడుతుంది. అది పరుగెత్తినప్పుడు పుట్టే ఉష్ణాన్ని కూడా దాని శరీరం తట్టుకోలేదు.
- స్ట్రాబెరీలలో కన్నా నిమ్మకాయల్లో చక్కెరశాతం ఎక్కువ.
- దుగ్గిరాల గోపాలకృష్ణయ్య బిరుదు – ఆంధ్రరత్న
- చీరాల–పేరాల పోరాటం నాయకుడు – దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
- 1921లో పన్నుల ఎగవేత యాత్రలో పాల్గొన్నవారు ఎవరు – పర్వతనేని వీరయ్యచౌదరి
- రామదండు అనే వాలంటీర్ల దళాన్ని ఏర్పరచినది ఎవరు – దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
- దేశభక్త అనే బిరుదు ఎవరికి కలదు – కొండా వెంకటప్పయ్య
- శాంతి సేనను స్థాపించినవారు పర్వతనేని వీరయ్య చౌదరి
- అల్లూరి సీతారామరాజు తన అనుచరులతో మొదట దాడి చేసిన పోలీస్ స్టేషన్ – చింతపల్లి
- మాక్ నాయక్ అనే పత్రికను ప్రారంభించినది – బి.ఆర్.అంబేద్కర్
- తినేటప్పుడు కప్ప కళ్లు మూసుకుంటుంది.
- మెక్సికో నగరం ఏటా 18 అంగుళాలు కుంగుతోంది.

-సేకరణ వై.ఎల్. రవిరాజు.

# శిలువ

**- సైమన్ డేనీ**



(గత సంచిక తరువాయి...)

మానవజాతి శపించబడినది. యెహోవా దేవుని యొక్క మాటను అతిక్రమించిన సర్పము, స్త్రీ, ఆదాములవల్ల సర్వసృష్టి జంతువులు, చెట్లు, నేల శపించబడ్డాయి. ఆదాము కడుపులోవారు ఈ శాపాన్ని పంచుకుంటున్నారు. ఈ శాపానికిశిక్ష మ్రాను మీద -శిలువమీద మరణించి, నరకానికి వెళ్ళవలసి వున్నది. అలాగే క్రీస్తుకు ముందు కూడా తప్పుచేసిన కాని దేవుడు తన ధర్మశాస్త్రానికి విరుద్ధంగా ఏమీ చేయకుండానే శపించబడిన వారందరూ మరణించి, నశించి పోకుండా మనందరికోసం ఒక్క పరిశుద్ధుణ్ణి పాపిగా చేసి మనశాపాన్ని ఆ రక్తంలో మన పాపాల్ని శుద్ధి అయ్యేటట్లు చేసాడు. దేవుడు ఆ విధంగా పాపాల్ని అసహ్యించుకుని, పాపుల్ని ప్రేమించే దేవుడు తన కృప, కనికరం, కటాక్షం చూపించుకున్నాడు.

ఇదే శిలువ విలువ రెండు రకాలుగా వుంటుంది. నశించి పోయి, నరకా నికెళ్ళాలనుకునే వారికి వెర్రితనంగా కనబడుతుంది కాని నరకాన్నుండి రక్షింపబడాలనుకునే వారికి దేవుని శక్తి పౌలు చెప్పింది. క్రీస్తు శిలువకు శత్రువులుగా నడుస్తున్నవారు వారి నాశనాన్ని వారే సిద్ధం చేసుకుంటున్నారు. మతానికి దీనికి ఏమీ సంబంధం లేదు. ఆత్మస్వరూపుడైన దేవుడు ఇప్పుడు (అప్పుడు) మనుష్యకుమారుని రూపంలో పుట్టాడు. రక్తప్రోక్షణ లేకుండా పాపక్షమాపణ వుండదు. గనుక, తన స్వంత పరిశుద్ధ రక్తాన్ని ప్రోక్షించాడు గనుక దీనికి వేరుగా మరోమార్గం ఎక్కడుంది? ఈ పుత్రుడు చేసింది నమ్మకపోతే గతి వుండదు, స్వర్గం వుండదు, అసలు లోకమేలేదు. లోకంలో వున్న ప్రతీవారూ యేసునామంలో మోకాళ్ళువంచి, ఆయనను తమ స్వంత నోటితో ఒప్పుకోవాలి. భూరాజులు, భూరాణులు, మహా చక్రవర్తులు, మహాజ్ఞానులు, శాస్త్రజ్ఞులు, వేదాంతులు, ధనికులు, దరిద్రులు, విద్యావంతులు, నీచులు, నీతిమంతులు, నాస్తికులు, ఆస్తికులు, రోగులు, ఆరోగ్యవంతులు, చిన్న బిడ్డలు, ముదుసలులు, వివాహితులు, అవివాహితులు, షండులు, కొజ్జాలు, వ్యభిచారులు, త్రాగుబోతులు, జారులు, పురుష సంయోగులు, రాజకీయ నాయకులు అన్నిరకాలవారు నమ్ముతున్నారు.

కాలము సమీపించినది గనుక సమయాన్ని పాడుచేయక , నీ ప్రాణం పోకముందే ఈ ప్రభువును నమ్మి, చనిపోయిన తర్వాత మర్లా ఆ ప్రభువుతోనే నిత్యజీవములో గడపడానికి సంసిద్ధమవ్వు.

**శిలువే నా శరణాయెనురా...**
**శిలువయందే ముక్తిబలము**
**జూచితిరా...**
**విలువలేని ప్రేమామృతము**
**గ్రోలితిరా....**
**శిలువను జూచుకొలది -**
**శిలసమానమైన మనసు**
**నలిగి కరిగి నీరగుచున్నదిరా....**
**పలువిధ పథములరాసి,**
**ఫలితమేమీ గానలేక**
**శిలువ ఎదుటను**
**నిలిచినాడనురా !**

**- చెట్టి భానుమూర్తి**

# ముషారఫ్‌పై ప్రతిపక్షాల దాడి



దేశంలో శాంతిభద్రతలను కాపాడటంలో ముషారఫ్ ప్రభుత్వం విఫలమైందని పాకిస్తాన్ ముస్లింలీగ్ సమాజ్ ముట్టాహుదా మజ్లిస్ ఈ అమాల్ నేతృత్వంలోని ప్రతిపక్ష కూటమి ఆరోపించింది. ఇందుకు బాధ్యత వహిస్తూ ముషారఫ్ తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. లాల్ మసీద్ ఆపరేషన్ పై ప్రతిపక్షాలు ముప్పేట దాడి చేశాయి. అమాయకులైన లాల్ మసీద్ విద్యార్థులపై లాఠీచార్జి జరపడం అమానుషమని ప్రతిపక్ష నేత మౌలానా ఫజ్లూర్ రెహ్మాన్ అన్నారు. ఇస్లామిక్ దేశంలో ఉగ్రవాదంపై పాటించాల్సిన అంశాలన్నింటినీ ముషారఫ్ ప్రభుత్వం తోచిపుచ్చిందని ఆయన ఆరోపించారు. ఉగ్రవాదంపై పోరులో అమెరికాకు ప్రస్తుతం ఇస్తున్న సహకారాన్ని కూడా వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సొంత దేశంలో సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న వారిపై కాల్పులు జరపడం అమానుషమని ఆయన అన్నారు. అమెరికా తనకు తాను ఈ పని చేయలేక ముషారఫ్ చేత చేయిస్తోందని ఆరోపించారు. ఈ సంఘటనలతో తమ దేశానికి చైనాతో ఉన్న సంబంధాలు కూడా దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# భూపోరాటం రక్తసిక్తం

క్రైస్తవనాడు ప్రతినిధి, ఖమ్మం: భూపోరాటంలో భాగంగా గత నెల చివరిలో ఖమ్మం జిల్లా ముదిగొండలో వామపక్షాలు, టిడిపి ఆధ్వర్యంలో జరిగిన రాస్తారోకో రక్తసిక్తమైంది. ఆందోళనకారులను అదుపుచేయడంలో విఫలమైన పోలీసులు కాల్పులు జరపగా ఏడుగురు మృతిచెందారు. అనేకమంది గాయపడ్డారు. ఈ సంఘటనను అన్ని పార్టీలు ఖండించాయి. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రాజీనామా చేయాలని తెలుగుదేశం, సిపిఎం డిమాండ్ చేశాయి. ఈ సంఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

# కృష్ణపట్నం రైల్వే లైనుకు ఆగస్టులో శంకుస్థాపన

కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆగస్టులో రాష్ట్ర పర్యటనకు వస్తున్నారు. నెల్లూరు జిల్లాలో దాదాపు ఎనభై కోట్ల రూపాయలతో చేపడుతున్న కృష్ణపట్నం- వెంకటా చలం రైల్వేలైను నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసేందుకు సోనియా గాంధీ వస్తున్నారని కేంద్రమంత్రి పనబాక లక్ష్మి తెలిపారు. ఇదిలా ఉండగా ఆగస్టు ఏడోతేది నుండి ఐదు రోజులపాటు నెల్లూరుజిల్లా గూడూరు లో భారత్ నిర్మాణ్ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ ఐదురోజుల భారత్ నిర్మాణ్ కార్యక్రమం సందర్భంగా పెద్దఎత్తున వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని ఆమె తెలిపారు. జిల్లా ప్రజలు ఈ కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐదు రోజుల భారత్ నిర్మాణ్ కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఐదు రోజుల భారత్ నిర్మాణ్ కార్యక్రమాన్ని కేంద్రమంత్రి రేణుకా చౌదరి ప్రారంభిస్తే, ముగింపు సమావేశానికి కేంద్ర వాణిజ్య శాఖ సహాయమంత్రి జైరాం రమేష్ హాజరవుతారని వివరించారు.

RNI APTEL/2006/17980 "యేసుక్రీస్తు అందరికి ప్రభువు" -బైబిల్ Postal Regd. No. VSP-142/07-09

యేసుక్రీస్తును ఆశ్చర్యకరరీతిలో జ్ఞానయుక్తంగా వివరిస్తూ తక్కువ సమయంలో ఎక్కువ ప్రాచుర్యం మరియు కేంద్రప్రభుత్వం, పోస్టల్ రిజిస్ట్రేషన్ పొందిన మొట్టమొదటి పక్షపత్రిక.

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH

e-mail: christavanaadu1@yahoo.co.in
y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

1st Anniversary

ప్రియమైన దేవునివారలారా!

క్రైస్తవనాడు ఆధ్యాత్మిక సామాజిక పక్షపత్రిక ప్రారంభించబడి దిగ్విజయంగా మొదటి సంవత్సరం పూర్తిచేసుకోబోతుంది. కాబట్టి క్రీ॥శ॥ 2007 ఆగష్టు ద్వితీయార్ధంలో తొలివార్షికోత్సవం సందర్భంగా క్రైస్తవనాడు ప్రత్యేకంగా రూపుదిద్దుకొంటుంది. క్రైస్తవనాడులో మీ ప్రకటనలేవైనా ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలకు తెలుస్తాయి. ఇదొక ప్రత్యేకతగా గుర్తించబడింది. ఈ ప్రత్యేక వార్షికోత్సవ సంచికను మల్టీకలర్‌లో రూపుదిద్దుటకు మీ వంతు సహకారాన్ని మేము కోరుతున్నాం. మీ "వాణిజ్య ప్రకటనలు" "సంఘాల చరిత్ర, కార్యక్రమాలు" "సంస్థలు, సేవాకార్యక్రమములు" "దేశసౌభాగ్యానికి దోహదపడే అంశాలు" "సంస్థల వివరాలు, అధిపతుల వ్యక్తిత్వ, నాయకత్వ ఆధిక్యతలు" మొదలగునవేవైనా మాతో పంచుకొని, తద్వారా అశేషాంధ్ర క్రైస్తవనాడు పాఠకులకు తెలియజేయాలనే మా అభిలాషను ఆశీర్వదించాలని ఆశిస్తున్నాము. మీరు ఇవ్వదలుచుకున్న వివరాల కొరకు మీ పిలుపుకై మేము వేచియున్నామని గుర్తుంచుకుంటారని నమ్ముతున్నాం. ఈ ప్రత్యేక సంచికలో సమకాలీన విషయాలతోబాటు, బైబిలునందు అనేక ఆశ్చర్యకర సంగతులు, అంశాలు వివరించబడతాయి. బైబిలుపై మీకున్న సందేహాలు తీర్చుకొనుటకు సమయం తక్కువ వుంది. కాబట్టి మీకున్నటువంటి సందేహాలను మాకు వ్రాసి తగు జవాబు ప్రత్యేక సంచికలో పొందగలరు. ఆసక్తిగలవారు వెంటనే వ్రాయండి. యేసుక్రీస్తు కృప, దేవుని ప్రేమ, పరిశుద్ధాత్మ సహవాసం మనందరికిని తోడైయుండును గాక!

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమపరచబడు నిమిత్తమును... మా కొరకు ప్రార్థించుడి -బైబిల్

సంప్రదించండి : 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, దుర్గాగుడి వెనుక
హనుమంతవాక జంక్షన్, విశాఖపట్నం - 53040
9849134647, 9393121588, 9866113513

చదవండి! చదివించండి!! సహకరించండి!!!

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

# మినిస్త్రీలు

ధారావాహికం-15

- ఎడిటర్

## చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

✶ యెహోవానగు నేను నిన్ను మొత్తువాడనై యున్నానని నీవెరుగునట్లు నీయెడల కటాక్షముంచకయు కనికరము చూపకయు నుందును, నీ ప్రవర్తన ఫలము నీవనుభవింపజేసెదను



# కె.ఎ.పాల్ × కాంగ్రెస్



## బైబిల్ ప్రామాణికంగా ఒక సమీక్ష

## క్రీ॥శ॥ 2007 జూన్ నెల క్రైస్తవలోకంలో విస్మయం!

## ఘాటుగా స్పందించిన ప్రభుత్వం !!

## కె.ఎ.పాల్ వాదనలను బలపర్చని, సహకరించని క్రైస్తవులు?..

### పిచ్చిప్రేలాపనలుగా జమకట్టబడిన కె.ఎ.పాల్ వాదనలు

### క్రైస్తవులకిది తగునా? అని ప్రశ్నించిన విజ్ఞులైన క్రైస్తవులు

**ముందు ముందు రోజుల్లో క్రైస్తవులెలా మసలుకొని తనయెడల "భయభక్తులు" కలిగి ఉండాలో రుచి చూపించిన ప్రభువైన యేసుక్రీస్తు అని బహిరంగంగానే చర్చిస్తున్న భక్తిపరులైన క్రైస్తవులు.**

**హెచ్చించిన దేవుడే పడద్రోయ సమర్థుడని భయం కలిగి జీవించాలని లేఖన పండితులైన వారి హెచ్చరిక!**

**జయపాల్ (చెన్నై) :** ఆస్తిపాస్తులు సంపాదించుకొనుటకు, పేరుప్రఖ్యాతులు సంపాదించుకొనుటకు ఆసక్తి చూపిస్తున్నారు. వాటిని గూర్చి ప్రభువు అడుగరు. నా కొరకు ఎన్ని ఆత్మలను నా పుస్తకం ద్వారా రక్షించావు అని అడుగుతారు. మాబోటి వారు అది గుర్తెరిగి ఎంతో భయభక్తులతో పనిచేస్తున్నాము.

మతరాజకీయాలు అను అంశంపై చర్చావేదికనందు పలువురి అభిప్రాయాలు చదవండి.

**ఫాదర్ బాస్కో :** ఆయన (కె.ఎ.పాల్) మంచిని చేసిననూ, ఇటువంటివి చేయకూడదు. పోరాటాల్లో పాల్గొనవచ్చును గానీ, రాజకీయాలను మాట్లాడరాదు.

**కిరణ్‌కుమార్‌రెడ్డి (రాజకీయనాయకులు):** ఆయన స్టేట్‌మెంట్లు హాస్యాస్పదం.

**హిందూపండితులు :** తన స్వార్థం కొరకు భారత్‌కు అమెరికాకు చిచ్చుపెట్టే మాటలు మాట్లాడారు.

**అబెదుల్లా(ముస్లింనాయకులు):** ఓట్లు లెక్కచెప్పి భయపెట్టబోయారు.

**చివరిగా టి.వి.-9 వారు :** రాజకీయాల్లో తలదూర్చడం సమసంజం కాదు. వారిని ప్రజలు నమ్మరు.

**వికటకవి (టివి-9) :** బోలెడు రహస్యాలను బయటపెడతానన్న పాల్ రూటుమార్చి నీరుగార్చాడెందుకో....!

**ఎస్.పి.బాలు :** దేవుని అడ్డుపెట్టుకుని వ్యాపారాలు చేసినవారిని గుర్తించి జాగ్రత్తపడాలి. దొంగస్వాములైనా, బాబాలైనా ఎవరైనా మనము జాగ్రత్త వహించాలి. లేకపోతే ప్రాణాలే పోతాయి. కుటుంబాలే పాడవుతాయని గుర్తించాలి.

**✶ఆయన కాలములను సమయములను మార్చువాడై యుండి, రాజులను త్రోసివేయుచు నియమించుచు వున్నవాడును**

ఇంకా ఎన్నో విశేషాలు మీకును తెలిసే వుంటాయి. ఏదైతేనేం జూలై నలాఖరుకు రాబోయేటప్పటికి కె.డి.రాజులో కొంత మార్పు కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది. దానికి ఆధారం ఆయన టి.వి.ప్రసంగమే! ప్రసంగంలో తమ ఒకప్పటి స్థితిని గుర్తుచేసుకున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఆయన ఒక సభలో పాల్గొన్నప్పుడు ప్రసంగీకుడైన వేరొకరు అక్కడున్న వారిని గూర్చి చెప్తూ... ఇక్కడున్న వారెందరో ఒకప్పుడు ఏమీ లేనివారేనని, నేడు లోకాన బహుఘనులుగా ఉన్నారని అన్నారట.

నిజమే కదా ఒకప్పుడు ఎలా ఉండేవాడిని? ఇప్పుడెలా వున్నానని గుర్తించి దేవునికి స్తోత్రాలు చెల్లించానని కె.డి.రాజు తన ప్రసంగంలో చెప్పారు. నిజానికి ఆ సమయంలో ఆ ప్రసంగీకుని గూర్చి ఈయనే విధంగా ఆలోచించారో దేవునికెరుక. తగ్గింపుధోరణి ఉండుట మేలే చేస్తుంది. <u>ఎవరికి వారు తగ్గించుకుంటూ ఒకరినొకరు ఘనులుగా ఎంచుకుంటే క్రీస్తుసేవ ఎప్పుడో చక్కగా విస్తరించేది. సేవచేయుట కంటే సేవ చేయించుకొనుటకే అధికులు ప్రాధాన్యత ఇస్తున్నారని ఇట్టే ఎవరికైనా తెలిసిపోతుంది.</u>

ఇప్పటికిని వీరి టివి ప్రోగ్రాములు చూచువారికి చోద్యంగానే కనబడుతుంటాయి. జూలై చివరిదినాల్లో షరామామూలుగానే కె.డి.రాజు ప్రసంగానంతరం కె.ఎ.పాల్ బెంగుళూరు నందు జరుపుచున్నటువంటి నిరాహారదీక్షను గూర్చి చూపారు.దీన్ని గూర్చి వివరణ ఇస్తూ కె.ఎ.పాల్ క్రొత్తగా స్థాపించిన గాంధీ-కింగ్-పాల్ అనే పరిచర్యను,దానికి అవసరమైన నిధులనువిడుదల చేయుటకు ప్రభుత్వం సహకరించాలని వేడుకున్నారు. ఇంతకూ ఈయనగారు ప్రకటించవలసింది గాంధీ మార్గమా? క్రీస్తు మార్గమా? ఆయనకే తెలియాలి.

ఎందుకంటే ప్రభుత్వం తనను గాంధీజీ గొప్పతనం గూర్చి లోకానికి తెలియజేయకుండా ఆపుతుందని ఇంతకుముందొకసారి చెప్పారు.

<u>ఈయనగారు లోకప్రసిద్ధిపొందింది గాంధీజీని గూర్చి బోధించా? లేక క్రీస్తును ప్రకటించుట వలనా?</u>

విజ్ఞులైన వారు ఆలోచించాలి. బెంగుళూరు ఉపవాసం గూర్చి చూపిస్తూ వివరించారు. ఆ ప్రోగ్రామ్‌లో చివరిగా ఎప్పటిలా జయసుధచే ముక్తాయింపు ఇచ్చుట హాస్యాస్పదంగా కన్పించింది.

(వివరణ తదుపరి సంచికలలో)

ఎడిటర్ ఫోన్ నెంబర్ మారినది

గమనించగలరు


సెల్ : 9346960601

RNI APTEL/2006/17980



# బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ & యుపిఎఫ్ వారి దేవుని కార్యాలు

## యుపిఎఫ్ ఆనవాయితీగా తమచే నిర్మించి ప్రతిష్టించబడిన మందిరాల వద్ద ప్రతి సంవత్సరం జరిపే 'క్రీస్తు రక్షణ సువార్త కూటములు'



Bishop Dr.K.John Peter
Founder & Director
United Pastors Fellowship

మల్కాపురం, గ్రేటర్‌విశాఖ : జీసస్ గ్రేస్ ప్రేయర్‌హాల్ పాస్టర్ సమర్పణరాజు ఆధ్వర్యంలో కూటములు ఘనంగా జరిగాయి. యుపిఎఫ్ పాస్టర్లందరూ పాల్గొని తమ ఐక్యతను చాటారు. పాస్టర్ సమర్పణరాజు యుపిఎఫ్‌కు కోశాధికారి అగుటవలన, పరిసర ప్రాంతాల్లో మంచిపేరు ఉన్నందున అనేకమంది పాస్టర్లు, విశ్వాసులు ఈ కూటముల్లో పాల్గొన్నారు.


మందిరం నిలువచోటు లేనట్లు నిండిపోయింది. రెండవ రోజున అనకాపల్లి యుపిఎఫ్ కన్వీనర్ సోలోమోన్ రాజు ప్రసంగించారు. తన ప్రసంగంలో అతిక్రమములు విడిచిపెట్టు ప్రతివాడును వర్థిల్లుతాడని వివరణాత్మకంగా వివరించారు. ప్రసంగం ఆలకించువారికి మేలు కలుగజేసేదిగా సాగింది. అయితే కొంత ఎక్కువ సమయం తీసుకున్నారు. నేటిదినాల్లో విశ్వాసులు 45 నిముషాల పాటు వినుటకే ఇష్టపడుట కష్టంగా వున్నట్లు అనేకప్రాంతాల్లో చేసిన సర్వేల వల్ల తెలుస్తుంది. ప్రసంగం మరీ బాగుంటే ఒక గంట వినగలరు. ప్రసంగీకులు ఈ విషయం బాగుగా గుర్తించాలి. లేకపోతే మొదట బాగుగా అన్పించినదే కడకు చప్పగా అయిపోతుందని గుర్తించాలి. కూడిన పాస్టర్లైతే ఈ మాత్రం మాకూ తెలుసులే అనే ధోరణినే అనేకచోట్ల కనబరుస్తుంటారట. వారొచ్చేది కేవలం సంఘాలకు వచ్చి ఆదరించు "ఘనుల" దృష్టిలో పడి లబ్ధిపొందుటకు మాత్రమేనని



సులువుగా గ్రహించవచ్చుని భక్తులైన విశ్వాసులు అనేక ప్రాంతాల్లో బహిరంగంగానే చెప్తుంటారు. ఈ విషయమై ఆలోచిస్తే అది నూటికి నూరుశాతం నిజమనిపించునట్లు గుర్తించవచ్చు. పాస్టర్లలో ఇటువంటి ప్రవర్తనగలవారే ఆంధ్రా అంతటా అధికసంఖ్యలో కనబడతారని చెప్పుటకు ఆస్కారముందనిపిస్తుంది. వీరు దేవుని దృష్టిలో పడుట కంటే లోకం దృష్టిలో పడుటకే అధిక ప్రాధాన్యతనివ్వడం విశ్వాసులను కలవరపరుస్తుంది. విశ్వాసులు అదే వరవడిని కొనసాగించుటకు అవకాశమెక్కువని గుర్తించాలి.

చివరిరోజు సభలో బిషప్ డా॥కె.జాన్‌పీటర్ ప్రసంగిస్తూ క్రైస్తవులైన వారు తమ కార్యాలను మాత్రమే చూచుకొనువారిగా ఉండరాదని చెప్పారు. లేఖనం చెప్పినట్లు ఇతరుల కార్యాలు కూడా చూడాలని హితవుపలికారు. ఇతరుల కార్యాలను చూచువారు తప్పక వర్థిల్లుతారని చెప్పారు. ప్రతివారు ఈ విధంగా ఆలోచిస్తే క్రీస్తుసువార్త మరెంతో బలపడుతుందని తద్వారా మనమున్న ప్రతిప్రాంతం ఆశీర్వదించబడుతుందని చెప్పారు. జీవితకాలం మట్టుకు తమ కొరకే ఆలోచించువారు గుర్తింపునకు నోచుకోరని హితవు పలికారు. లేఖనాల ప్రకారం జీవించు వారందరూ అత్యధిక ఆశీర్వాదాలు పొందవచ్చని చెప్పారు. మనం ఏమీ చేయలేం అనుకుంటే అలాగే ఉండిపోతామని, లోకానికి మాదిరిగా ఏమైనా చేయగలం అనుకుంటే సమస్తాన్ని దేవుడే చేయిస్తాడని ఖండితంగా చెప్పారు. ఆవిధంగా ఉన్న మన జీవితాలు మరెందరికో మార్గదర్శకంగా ఉంటాయని తెలుసుకోవాలన్నారు. అప్పుడే క్రైస్తవ జీవితానికి పరిపూర్ణత చేకూర్చిన వారిగా జీవించి దేవుని ఆశీర్వాదాలను నోచుకోవచ్చని చెప్పారు. పాస్టర్ సమర్పణరాజుతో తనకు సుమారు 16 సంవత్సరాల అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. పాస్టర్ సమర్పణరాజు మరెన్నో దేవుని కార్యాలు చేయుటకు తగిన శక్తిని దేవుడు ఆయనకు అనుగ్రహించాలని ప్రార్థించారు. పాస్టర్ సమర్పణరాజు వందన సమర్పణలో బిషప్ డా॥కె.జాన్‌పీటర్ మరియు వారి కుటుంబంతో గల అనుబంధాన్ని గుర్తుచేసుకుని కన్నీళ్లపర్యంతమయ్యారు. నిజమే కదా పాస్టర్స్ కుటుంబాలు దీనస్థితిలో ఉండగా నేనున్నానని అభయం ఇచ్చి, కుటుంబాన్ని తీర్చిదిద్దిన బిషప్ డా॥కె.జాన్‌పీటర్ సేవాతత్పరతను అనుభవించిన, అనుభవిస్తున్న వారికిది మామూలే అన్పిస్తుంది. యుపిఎఫ్‌లో కొనసాగుతున్న వారి జీవితాల్లో అనుభవిస్తున్న ఆధ్యాత్మిక ఆనందం వర్ణింపశక్యం కాదని చెప్పవచ్చు. ఒకరి గురించి కొన్ని వేలమంది తమ కుటుంబాలలలో ప్రార్థించుట యుపిఎఫ్ ప్రత్యేకత. అదే యుపిఎఫ్‌కున్న బలం.

## విజయనగరంలో యుపిఎఫ్ ప్రారంభం



బిషప్‌డా॥కె.జాన్‌పీటర్,సమర్పణరాజు,సోలోమోన్‌రాజు

యుపిఎఫ్‌లో విజయనగరం ప్రాంత కాపరులను ఐక్యపరుస్తూ నడుపుతున్న వివేక్ మరియు రవి పాస్టర్ల ఆధ్వర్యంలో 2007 జులై 18న వియనగరం యుపిఎఫ్ ప్రారంభించబడింది. బిషప్ డా॥కె.జాన్‌పీటర్ కాపర్ల సౌలభ్యం కోసం ప్రాంతీయవారీగా యుపిఎఫ్‌ను ఏర్పరుస్తున్నారు. అందులో భాగంగానే విజయ నగరం యుపిఎఫ్ ఆవిర్భావం. ఇప్పటికే యుపిఎఫ్ విశాఖపట్నం, అనకాపల్లి, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, నిజామాబాద్, శ్రీకాకుళంలో ఉంది. ఇతర రాష్ట్రాల్లోని ఖరగ్‌పూర్, కటక్, బెంగుళూరులలో కూడా యుపిఎఫ్ వర్థిల్లుతోంది. విజయనగరంలో ఎప్పుడో యు.పి.ఎఫ్ ప్రారంభించాల్సి ఉండగా అది లేటయిందని పాస్టర్ రవి తెలిపారు. దేవుని చిత్తం ఇప్పుడే ఉందేమో అందువల్లే ఇన్నాళ్లూ ప్రారంభించలేకపోయామని సమర్థించుకున్నారు. ఇదే కార్యక్రమంలో బిషప్ డా॥కె.జాన్‌పీటర్ పెద్దకుమారుడు చిరంజీవి జాన్ ఎడ్వర్డ్ ఆశిష్ వివాహ మహోత్సవానికి సంబంధించిన ప్రకటన చేస్తూ శుభలేఖలు కాపరు లందరకూ ఇచ్చారు. విజయనగరం యుపిఎఫ్ ప్రారంభించినపుడే పెండ్లిని గూర్చిన ప్రకటన వెలువడుటను బట్టి విజయనగర ప్రాంత సేవకులు ఆనందించారు. బిషప్ డా॥కె. జాన్‌పీటర్ పెండ్లి ఏర్పాట్లు గూర్చి వివరిస్తూ పెండ్లికుమార్తె కుమారి ప్రేమానిస్సీ పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండల ఎంపిపి దాసి నెహ్రూ ఏకైక కుమార్తె అని చెప్పారు. దాసి నెహ్రూ కూడా సేవలోనే తనకు పరిచయమని చెప్పారు. సేవలో వారింటిని దర్శించినపుడు అనుకోని రీతిలో ఈ వివాహం నిశ్చయమైందని చెప్తూ అదంతా ప్రభువు తనపై, తన కుటుంబంపై చూపిన కృపగా భావిస్తున్నానన్నారు. దాసి నెహ్రూని గూర్చిచెప్తూ దైవసేవకుల సదస్సుఅత్తిలిలో ఆయన ఏర్పాటు చేసినపుడు ఆయనను గూర్చి మంచి సాక్ష్యం విన్నానని బిషప్ డా॥కె.జాన్‌పీటర్ చెప్పారు. ఆవిధంగా ప్రభువు మమ్మల్ని కలిపారని సంతోషంగా చెప్పారు. యుపిఎఫ్ వారింట తొలివివాహం సందర్భంగా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ దైవికంగా ఘనంగా జరుగునట్లు తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వివాహవిషయమై యుపిఎఫ్ వారందరూ ప్రార్థించాలని చెప్పారు. వివాహ లాంఛనాలలో



లోకానికి సంబంధించు క్రియలు వేటికిని తావియ్యలేదని చెప్పారు. రాబోయే కోడలు యుపిఎఫ్ సేవకు సహకారిగా ఉండాలని మాత్రమే తాను కోరుతున్నానని తనకున్న దైవచింతనను బిషప్ డా॥కె.జాన్‌పీటర్ చాటుకున్నారు. తన ప్రసంగంలో మన హృదయాలను ప్రభువైన యేసుక్రీస్తు ఏలాలని చెప్పారు. అలా ప్రభువుకు అప్పగింపని ఏ హృదయాన్నైనా పాపము ఏలుతుందని గుర్తెరగాలని హితవు పలికారు. క్రైస్తవుల్లోనే గురుగుసంబంధులు ఉంటారని తెలుసు కోవాలన్నారు. సేవకులు ఈ విషయంలో బహుజాగ్రత్త కలిగి ఉండాలని ఎవరు గోధుమలో ఎవరు గురుగులో జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. అందరినీ ఒకేలా ఆలోచించి వారితో జట్టుకడితే బలపడటం పోయి బలహీనులగుట ఖాయమని చెప్పారు.

యుపిఎఫ్‌లో వున్నవారందరు సంతోషంగా దేవుని సేవచేయుటే తను ఎక్కువగా ఇష్టపడతానన్నారు. కాపరులు యుపిఎఫ్‌కు ఏమీ ఇవ్వనవసరం లేదు. మీ చర్చిలను, స్థలాలను, ధనాన్ని యుపిఎఫ్ కోరదని ఖండితంగా చెప్పారు. అందరూ ఐక్యంగా కలసి సేవచేస్తే ప్రభువే తగు విధంగా సహాయం చేస్తారని చెప్పారు. మనం పనంటూ చేయుట మొదలుపెడితే దేవుడే తన పనికి కావలసినవి సమకూరుస్తాడని చెప్పారు. అందుకు తన సువార్తా పరిచర్యయే సాక్ష్యమని చెప్పారు. ఒకనాడు సామాన్యంగా ప్రారంభించిన పరిచర్యే నేడు రాష్ట్రాలు దాటిందని, అదంతా దేవుని కృపమాత్రమేనని చెప్పారు. సేవకులు ఈ విషయంలో పట్టుదల కలిగి సేవలో బలంగా వాడబడాలని వీలును బట్టి యుపిఎఫ్ తన సహాయ సహకారాలు మీకందిస్తుందని చెప్పారు. స్థానిక సంఘకాపరి వివేక్ వందన సమర్పణ చేశారు. తరువాత పాస్టర్ వివేక్ తన నూతన గృహాన్ని బిషప్ డా॥కె.జాన్‌పీటర్‌చే ప్రారంభింపజేసుకున్నారు. రాబోయే రోజుల్లో విజయనగరం యుపిఎఫ్ బిషప్ డా॥కె.జాన్‌పీటర్ ఆధ్వర్యంలో దేవుని కార్యాలెలా చేస్తుందో వేచిచూడాల్సిందే!



Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601, E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20